# శృంగార పురుషుడు!

రచన : శ్రీమతి పచ్చిగోళ్ళ సుధ



(రచయిత్రి)

'ఒరేయ్ మనోజ్! నాకేదో భయంగా వుందిరా. ఎంత చెప్పినా మా నాన్నగారు నా మాట వినిపించుకోకుండా తన ప్రయత్నం తనుచేస్తున్నారు. నన్ను నువ్వే రక్షించాలి. ఏదయినా సలహా యివ్వరా'' అంటూ మనోజ్ చేతులు పట్టుకున్నాడు శంకరం.

'శంకరం ఏమిట్రా నీ గోల! అడవి మనుషులకు కూడా శృంగారం తెలిసే ఈ రోజుల్లో నువ్వింకా యిలా వున్నావంటే చంటి పిల్లలుకూడా నవ్వుతారు. ఆ పక్షులకు శృంగారం ఎవరు నేర్పారనిరా సృష్టికి మూలంగా నిలుస్తున్నాయ్! బాధపడకురా. జీవితంలో పెళ్ళి అనేది నూరేళ్ళ పంట. ఈ రోజుల్లో ఏభైఏళ్ళ పంటనే చెప్పాలనుకో. నీకు జీవిత భాగస్వామిని దొరకబోతున్నది. నీ తోడుగా నిలిచి నీ నీడగా నిలిచి, నీ కష్టసుఖాలు పంచుకుని, నీకు ఒక తీయని జీవితాన్ని ఇస్తుంద. అలాంటి అవకాశాన్ని కాదనుకుని ఇలా బాధపడటం ఏం బాగాలేదు' అన్నాడు శంకరం ముఖంలోకి చూస్తూ మనోజ్.

"ఎందుకోరా ఎంత సమర్ధించుకున్న నాలో ఏదో భయం చోటుచేసుకుంటున్నాది. ఈ రోజుల్లో శంగారానికి లోనుకానివాడెవడు? ఎంత ప్రయత్నించినా శృంగారం అని ఎత్తగానే నరాలు బిగుసుకుంటున్నాయి" అన్నాడు నెమ్మదిగా శంకరం.

"ఒరేయ్ శంకరం...నా స్నేహితుడు పురుషోత్తం ఉన్నాడు. వాడికి శృంగారశాస్త్రం గురించి అంతా తెలుసు. అన్ని శాస్త్రాలువలె శృంగార శాస్త్రం ఒకటుంది. పూర్వం రోజుల్లో అన్ని విద్యలతోపాటు రాజులకు ఈ శృంగార శాస్త్రవిద్యను కూడా నేర్పేవారట. రాజులు ఈ విద్యలో ప్రావీణ్యత పొందేవారు. మనం ఇప్పుడేవెళ్ళి అతన్ని కలుసుకుందాం. నీ జీవితం నవరసాల శృంగారమయం చేసుకుందువుగాని" అంటూ వెళదామా అన్నట్లు చూచాడు మనోజ్!

"చాలా థేంక్సురా! నీ స్నేహితుడ్ని ఇప్పుడే కలుద్దాం పద" అంటూ కంగారు పెట్టాడు శంకరం.

"అబ్బ ఎంత తొందరరా! శృంగారం తెలుసుకుని సరసం ఆడేద్దామనే నీ ఆతృత" అంటూ నవ్వాడు మనోజ్!

"పోరా...రేపో మాపో మా నాన్న నాకు పెళ్ళిచేసి, కాపురం చెయ్యమంటుంటే మరి నాకు కంగారుకాక ఏం మిగులుతుంది? త్వరగానడు సలహా అడిగివద్దాం" అన్నాడు అడుగు ముందుకువేస్తూ శంకరం.

ఇద్దరూ కలసి పురుషోత్తం ఇంటికి దారితీసారు.

X X X

'శృంగార శాస్త్రం నేర్పబడును' పెద్ద పెద్ద అక్షలతో గుమ్మంపైన వున్న బోర్డును చూచి ముసిముసిగా నవ్వుకున్నాడు శంకరం.

"ఏమిటో నీలో నువ్వే నవ్వుకుంటున్నావు. అప్పుడే శృంగార పురుషుడివి అయిపోయావా ఏం" అన్నాడు తలుపులు తడుతూ మనోజ్!

వెంటనే తలుపులు తెరచుకున్నాయి. పురుషోత్తం మనోజ్‌ని చూచి లోపలకు ఆహ్వానించాడు. అతను శంకరాన్ని పురుషోత్తానికి పరిచయం చేసాడు. శంకరం గురించి పూర్తిగా వివరించి చెప్పాడు మనోజ్! అతను తలదించుకున్నాడు సిగ్గుగా.

రేపు ఉదయంనుండే ఈ విద్యను మీరు అభ్యసించవచ్చు. త్వరలో మీరు శృంగార పురుషులుగా మారగలరు. అందం, ఐశ్వర్యం ఉన్న మీలో శృంగారం లోపం కాకూడదు. దేనికయినా పట్టుదల అవసరం. అన్నాడు పురుషోత్తం.

"మనుజ్! ఇప్పట్నుండే మొదలుపెడితేపోలా" అన్నాడు అతినెమ్మదిగా మనోజ్‌కు వినిపించేలా శంకరం.

"ఛ...నోర్ముయ్! నీ కంగారూ నువ్వూనూ! వేళాపాళా లేదు. ఇంత రాత్రివేళ ఇక్కడికి రావడమేకాకుండా ఏదో నేర్చుకుంటాడట...నేర్చుకోవడం" అంటూ మందలించాడు మనోజ్.

"ఏమిటి మనోజ్! మీ స్నేహితు లిద్దరు చెవులు కొరుక్కుంటున్నారు. నేను వినకూడనిదా!" అన్నాడు పురుషోత్తం.

"ఏంలేదు. ఇక ఇంటికి పోదామా? అంటున్నాడు. అంత తొందరెందుకూ అంటున్నాను. అంతే" అన్నాడు మనోజ్ నిజాన్ని కప్పిపుచ్చుతూ.

"రేపు ఉదయం ఎనిమిది గంటలకు రండి" అన్నాడు

With Best Compliments From :

SUGUNA

SUBMERSIBLE PUMPS
Upto 150 Metres Depth
For all applications
Manufacturers:
ARCHANA INDUSTRIES
Administrative Office:
707, Avanashi Road,
P.B. No. 4003, Coimbatore-641 018.
Phone: 25512/25513
Distributors:
SRI RAMAKRISHNA CORPORATION
6, Errabalu Chetty St., MADRAS - 600 001.
Phone: 580401/581110



TRADE ENQUIRIES SOLICITED

పురుషోత్తం.

'అలాగే ఇక వస్తాను' అంటు లేచాడు మనోజ్. ఆ వెనుకే శంకరం లేచాడు.

'కూర్చో మనోజ్...టీ తీసుకుందువుగాని' అన్నాడు లోపలకు వెళుతూ పురుషోత్తం.

'నో...నో...ఇప్పుడే వద్దు. మా చెల్లెమ్మను కష్ట పెట్టకు' అన్నాడు మనోజ్.

'మీ చెల్లెమ్మ లేదురా. నేనే స్వయంగా చేస్తాను' అన్నాడు పురుషోత్తం.

'అయ్యబాబోయ్! నువ్వు చేస్తావా? అయితే అసలు వద్దు వెళ్ళిపోతున్నా...'

'నా టీ త్రాగితే ఇక్కడే నిద్రపోతావ్. అంత హాయిగా ఉంటుంది.'

'అందుకే వద్దంటున్నా...వస్తాను' అంటు బయటకు నడిచాడు మనోజ్. పురుషోత్తం దగ్గర మరోసారి శెలవు తీసుకుని నడిచాడు శంకరం.

X X X




సూర్యుడు ఉదయించగానే శంకరం కళ్లు తెరిచి మంచం మీదనుండి లేచాడు. కంగారుగా అన్ని పనులు కానిచ్చాడు. టిఫిన్ తిని బయలుదేరాడు. అప్పటికి ఏడుగంటల సమయం అయింది. మనోజ్ ఇంటికి చేరుకున్నాడు. ఇద్దరూ కలిసి పురుషోత్తం ఇంటివైపు దారితీసారు.

అప్పటికే పురుషోత్తం ఇంటి తలుపులు తెరచుకునే ఉన్నాయి. పదిహేనుమంది లోపల ఉన్నారు. వాళ్ళంతా తనలాంటివారే అనుకున్నాడు శంకరం. లోపలకు వెళ్లారు యిద్దరూ.

పురుషోత్తం అప్పటికే పాఠం మొదలుపెట్టాడు. శంక రాన్ని చూచి కూర్చోమన్నట్లు సైగచేసాడు. అతను

ANESH THE SYMBOL OF QUALITY & ELEGANCE

GANESH PRODUCTS

By - PROGRESSIVE ENGG. EQUIPMENTS

COIMBATORE-641 004. Phone : 73144

చెప్పుకుపోతున్నాడు. మనోజ్ వీక్లీ తిరగేస్తూ కూర్చున్నాడు.

"అరవై నాలుగు కళలోనూ ఈ శృంగార కళ ఒకటి. మనిషి మనిషి ఆకర్షితులు కావాలంటే ప్రతిఒక్కరిలో ఈ కళ ఉండి తీరాలి! ఈ రోజు శృంగార శాస్త్రంలోని వాత్స్యాయన శాస్త్రం గురించి చెబుతాను. శృంగారం గురించి తెలియాలంటే ఎన్నో పుస్తకాలు చదవాలి" అంటు ఒక్కో శాస్త్రం గురించి వివరించాడు పురుషోత్తం. ఆ రోజు పాఠం ముగించుకుని ఇంటిదారి పట్టారు మనోజ్, శంకరం.

'శంకరం ఎలా వుందిరా నీ శృంగార విద్య?' అన్నాడు మనోజ్.

"చాలా వివరంగా తెలియచెప్పారుగా పురుషోత్తంగారు. మొదట ఆడపిల్లలంటే నాకుండే బెరుకుతనం పోయింది. ఆయన చెప్పినట్లే ఈ రోజునుండి శృంగార శాస్త్రాలు చదువుతాను" అన్నాడు ఉత్సాహాన్ని కనబరుస్తూ శంకరం.

'చాలా సంతోషంరా మొదటి రోజునే ఇన్ని విషయాలు తెలుసుకున్నందుకు' అన్నాడు తృప్తిగా మనోజ్.

'నాకు తెలియని ఒక విషయం మిగిలిపోయిందిరా!'

"ఏమిట్రా?"

"ఈ శృంగార శాస్త్రాలు చదివినా అర్థంకానివారు ఏం చేస్తారు" అన్నాడు.


'అలాంటివారు వేశ్యల దగ్గరకు పోతారు. వేశ్యలు ఎంతో నేర్పరితనంతో ఎన్నో రకాల విద్యలు నేర్పుతారు' అన్నాడు మనోజ్.

'అలాగా! ఆ పని నేను చెయ్యలేనుకాని శాస్త్రాలే చదువుకుంటాను.'

శాస్త్రాలు తర్వాత చదువుకుందువుగాని ముందు కడుపు మాడుతున్నాది. ఎక్కడయినా హోటల్ కనిపిస్తుందేమో చూడు కనీసం కాఫీ అయినా నోట్లో పోసుకుందాం' అన్నాడు మనోజ్.

'ఇద్దరూ హోటల్‌కి దారితీసారు. ఇద్దరూ కడుపునిండా తిని ఇంటికి బయలుదేరారు.

నెల రోజులు గడిచేసరికి శంకరంలో చాలా మార్పు వచ్చింది. ఎక్కువగా మనోజ్‌తోనే గడిపేవాడు. ఎన్నో శృంగార విషయాలు శాస్త్రాలు చదువుకుని, పురుషోత్తం




ద్వారా కొంత, మనోజ్ ద్వారా మరికొంత సంపాదించుకోగలిగాడు. ఇప్పుడు పెళ్ళంటే భయంపోయి, ఆరాటం మొదలయింది. అమ్మాయిల వేటలో పడ్డాడు శంకరం.

శంకరం, మనోజ్ కలసి క్లాత్ షాప్‌కి వెళ్ళారు. ఫేంట్ పీస్‌లు సెలక్షన్ చేస్తున్నారు. ఒక అందాల సుందరి ఆ షాపులో అడుగుపెట్టగానే అద్భుతమయిన కాంతి మనోజ్ కళ్ళను తాకింది. ఎంతగా అతని కళ్ళు మెరిసాయి. ఆ కాంతి వచ్చినవైపు దృష్టి సారించాడు మనోజ్.

అపురూప శిల్పం, అందాలరాశి, దివినుంచి పొరపాటున భువికి దిగిన దేవతలా అనిపించింది మనోజ్ కళ్ళకు. రెప్పవేయడం మరిచిపోయాడు క్షణకాలం. ఆమె నడుస్తుంటే సన్నని నడుం సన్నగా నాట్యంచేస్తున్నది. ఆమె నల్లని పొడవైన కురులు పిరుదులమధ్య కదరాడుతుంటే మనోజ్ పెదవులు ఆతృతగా కదిలాయి. ఆమె శరీర ఛాయలో అతని రూపం చూచుకున్నాడు.

ఆమె ఒక్కసారి మనోజ్‌ని చూచింది. అంతే ఆమె కళ్ళలోనుండి వింతకాంతి అతన్ని తాకింది. తట్టుకోలేనట్లు ముఖం విదిలించాడు అతను. ఆమె ప్రతీ కదలికా అపురూపంగా ఉంది. 'పెద్ద పెద్ద కళ్ళు, కొనదేరిన ముక్కు, ఎర్రని పెదవులు, నున్నని బుగ్గలు, గులాబిరంగు శరీరఛాయ...ఓహో...ఏమని వర్ణించాలి' అనుకున్నాడు తన్మయతగా మనోజ్.

ఆమె ఆ షాపువాడితో పలికిన పలుకుకు మనోజ్ పరవశించి పోయాడు. ఆమె పలుకులు వీణ మీటినట్లున్నాయి. ఆ పలుకుల్లో తీయదనం, ఆమె కంఠం కోకిల కంఠం. ఆ అందాలరాశిని చూస్తుంటే పిచ్చెత్తిపోయింది అతనికి.

అతని నరాలు జివ్వున లాగడం మొదలుపెట్టాయి. ఆమెతో ఒక్క మాటయినా మాట్లాడకపోతే భరించలేని పరిస్థితికి దిగజారాడు మనోజ్.

"ఒరేయ్ మనోజ్...ఎమిట్రా... ఆ ఆలోచన. నీ బుర్ర ఇక్కడ లేదనుకుంటాను. ఇందాకట్నుండి పిలిస్తుంటే పలకవేం'' అన్నాడు మనోజ్‌ని కుదుపుతూ.

"ఒరేయ్ శంకరం...అలా చూడరా...ఆ భూలోక సుందరిని, ఆ అందాలరాశిని, మనలాంటి మానవులకు దర్శనమిచ్చిందంటే మన జన్మ తరించినట్టే, ఆమెను ఒక్కసారి పలుకరించాలిరా...ఈసారి నాకు నువ్వే సలహా చెప్పాలిరా. అన్నాడు ఆమెవైపు కన్నార్పకుండా చూస్తూ మనోజ్.

మనోజ్ చూపించినవైపు దృష్టి తిప్పాడు శంకరం. అతని కళ్ళు ఆశ్చర్యంగా మెరిసాయి. ''అబ్బా...ఎంత సౌందర్యవతీ...శంఖంవంటి కంఠం, సంపెగవంటి నాసిక, ఇంద్రనీలములువంటి కనులు, మన్మథుని విల్లువంటి కనుబొమలు, నున్నటి చెక్కిళ్ళు, పలుచని ఎర్రని పెదవులు, నల్లని పొడవైన జడ, సన్నని నడుముమీదనుండి ఎత్తయిన పిరుదలమీదకు నాట్యంచేయిస్తూ ఆమె ఇటూ అటూ నడుస్తుంటే ఏమి అందం" అనుకున్నాడు. ఆశగా ఆమెవైపే చూడసాగాడు.

ఆమె అతనివైపే వస్తూ కనిపించింది, అందమయిన వక్షస్థలం పయ్యెదచాటున దోబూచులాడుతుంటే శంకరానికి మతిపోయింది. మనోజ్ తననే మర్చిపోయి ఆమెను చూస్తున్నాడు.

''ఎక్స్యూజ్ మీ...హన్‌డ్రెడ్ రూపీస్ చేంజి ఉంటే ఇస్తారూ!" అంది శంకరం దగ్గరకువచ్చి ఆమె.

ఆమె అలా పలుకరించేటప్పటికి నోటినుండి మాట రాలేదు. నోరెల్లబెట్టి చూస్తున్నాడు శంకరం.

''మేడమ్...ఇవిగో" అంటూ పది పదినోట్లు తీసి ఆమెచేతిలో ఉంచాడు మనోజ్.

''మెనీ థేంక్స్" అంటూ అందుకుంది.

"మీ పేరు ?'' అన్నాడు ఆశ్చర్యంనుండి తేరుకుని ధైర్యంగా అడిగాడు శంకరం.

With best compliments from :

Phone : 26065 Tel. : "SANTHI STAR"

# Santhi Diamonds

Props : B. K. N. KANNAN & SONS

37, Big Sowrastra Street, TIRUCHIRAPALLI - 620 008.

శాంతి వజ్రములు

మేము అత్యుత్తమమైన టెక్‌లీన్ స్టార్ డబుల్ కటింగ్

శాంతి స్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్నిచ్చే రీతిగా

తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత

"రోజా'' అంది సన్నగా.

''బ్యూటిఫుల్ నేమ్'' మనసులో అనుకున్నాడు మనోజ్.

''రోజాగారూ! మా కారులో డ్రాప్‌చేస్తాం రండి'' అన్నాడు వెళుతున్న ఆమెతో చొరవగా.

వెంటనే ఒప్పుకుంది రోజా. అంత త్వరగా తమ అదృష్టం పండుతుందని ఊహించని శంకరం, మనోజ్‌లు ఒక్క ఉదటన కారును సమీపించారు.


మనోజ్ డ్రైవ్‌చేస్తున్నాడు. మనోజ్ ప్రక్కనే శంకరం కూర్చున్నాడు. వెనుకసీట్లో రోజా కూర్చుంది, ఇద్దరి మనసులూ రోజా గురించే ఆలోచిస్తున్నాయి. స్టీరింగ్ దగ్గర ఉన్న అద్దంలోనుండి స్పష్టంగా కనిపిస్తున్న రోజా అందాన్ని కళ్ళతోనే జుర్రేస్తూ డ్రైవింగ్ చేస్తున్నాడు మనోజ్

రోజా మనసు శంకరాన్ని వర్ణించుకోసాగింది. తెల్లని శరీరచ్ఛాయ. ఉంగరాలజుట్టు, గుండ్రని కళ్ళు చక్కని ముక్కు ఎంతో అందంగా ఉన్నాడు బలమయిన ఛాతి ఆడవార్ని ఇట్టే ఆకట్టుకొనేలా ఉంది, ఎత్తయిన విగ్రహం వయసులో వున్న అమ్మాయిలు మోహించేలా వుంది. అతని ముఖంలోని అమాయకత ఆ కళ్ళలోని అతీత కాంతి, ఎందుకో తన మనసు అతన్ని కోరుకుంటోంది. మనసుని జోకొట్టి, మామూలుగా వుండటానికి ప్రయత్నించింది

''హలో'' పిలిచింది రోజా,

ఆ పిలుపుకు ఇద్దరూ ఒకేసారి వెనుదిరిగారు. శంకరం ముఖంలోకి చూస్తూ 'మీ పేరు' అంది అతి తియ్యగా.

*With Best Compliments From :*




SREE SRINIVASA FOUNDRY

Amman Kulam Street, COIMBATORE-641 037.

'శంకరం' అన్నాడు మురిసిపోతూ.

మనిషికి తగ్గ పేరుకాదు. అనుకుంది మనసులో.

"ఏం చేస్తుంటారు?" ఉద్యోగ వేటలో ఇంకా ఉత్తీర్ణు కాలే...అన్నాడు.

'తమాషాగా మాట్లాడతారు' అంది.

'ఇంతకీ మీరేం చేస్తారు?'

మనోజ్ మనసు మండిపోతున్నది. అతను కష్టపడి డ్రైవ్ చేస్తూంటే ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటారా. అసలు ఈ రాస్కెల్‌కి బుద్ధిలేదు, తిట్టుకున్నాడు.

'మీలాగే ఉద్యోగ ప్రయత్నాలు చేసి చేసి విసుగుచెంది అడ్వర్‌టైజుమెంట్ గర్ల్‌గా పనిచేస్తున్నాను' అంది.

'మీరు ఎక్కడ ఉంటున్నారు' అన్నాడు ఆమె కళ్ళలోకి ఆరాదనగా చూస్తూ శంకరం.

'ఒక ఊరని ఏం చెప్పను. నాకు ఎవ్వరూలేరు. ఒంటరి దాన్ని. ఎలాగో బ్రతికేస్తున్నాను. యవ్వనంలోవున్న ఆడది ఒంటరిగా బ్రతకడం చాలా కష్టమని అనుభవంలో తెలుసుకున్నదాన్ని. అందుకే తోడు వెదుక్కుంటున్నా' అంది తల దించుకుని.

'రోజాగారూ! నేనూ మీలాగే తోడుకోసం చూస్తూన్నా. సంపాధన లేకుండా తోడు తెచ్చుకున్నా జీవితం నరకమే అవుతుంది. ఉదోగ్యం సంపాదించాలంటే నా వయసుకాస్తా ముదిరిపోతుంది. అందుకే ఏదో వ్యాపారం చేసుకుందామనుకుంటున్నాను' అన్నాడు.

ఇంతలో ఆమె చెప్పిన అడ్రసు రావడంతో కారు ఆపు చేసాడు మనోజ్.

శంకరానికి తన అడ్రస్ యిచ్చి కలవమని చెప్పి వెళ్ళిపోయింది.

మనోజ్ ఈర్ష్య అంతా బయటపెట్టాడు. ఆ దాడికి తట్టుకోలేక అక్కడనుండి తప్పించుకున్నాడు శంకరం.

X X X

'ఒరేయ్ మనోజ్! రోజా నేను చాలా మాట్లాడుకున్నాం. పెళ్ళిచేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నాం. ఈ విషయం నాన్నగారితో చెప్పాలంటే బెదురుగా ఉంది. నీ సలహా చెప్పరా?' అన్నాడు శంకరం.

'పోరా! నేను చెప్పిన సలహాతో నేను ఆరాదించే రోజాను నీదాన్ని చేసుకుందామని నిర్ణించుకున్నావ్? ఇప్పుడు నేను చెప్పే సలహాతో నన్నే కానిస్తావ్? ఇక నీకు సలహా ఇవ్వడం జరగదు' అన్నాడు మనోజ్ బాధగా.

'మనోజ్! నన్ను క్షమించరా? రోజామీద నీకు మనసు వుందని నాకు తెలియదు. రోజా నన్ను ప్రేమిస్తున్నట్లు తనే ముందుగా చెప్పింది, ఆమెకోసం పరితపించే నేను వెంటనే ఆమెను స్వీకరించాలనుకున్నాను. నా గుండెల్లో గుడికట్టి ఆమెనే దేవతగా పూజించి. ఆరాదించాలనుకున్నాను. ఈనాడు ఆ సౌందర్యవతిని పొందగలిగానంటే నా అదృష్టానికి మూలం నువ్వేనని ఎన్ని జన్మలకూ మరువను. ఆడదంటే ఆమడదూరాన వుండే నాకు పూర్తిగా శృంగారం గురించి తెలిపోవు. నాకు ఆశలు రేకెత్తించావు. జీవితంమీద ఆశ పెంచావు. నీ స్నేహితుడిగా ఏంచెయ్యమన్నా చేస్తాను' అన్నాడు శంకరం.

అతని మాటలకు మనోజ్ మనసు కుదుటపడింది.

'శంకరం నన్ను క్షమించరా! ఏమిటో ఆ అందాలరాశి నాదికాదు అనుకునేటప్పటికి నాకు ఏదో లోటుగా అనిపించి సంస్కారాన్ని మరిచి నిన్ను ఏవేవో అన్నాను. శృంగారం అంటే ఏమిటో తెలియని నువ్వు ఒక అపురూపవతిని పొందగలిగావు. అన్నీ తెలిసిన నేను ఏంపొందాను. నేను అన్నట్లే నీవు "శృంగార పురుషుడివిరా" అన్నాడు నవ్వుతూ.

అతని నవ్వుతో శృతి కలిపాడు శంకరం.

---

జన్మదిన శుభాకాంక్షలు

ఒక్కో చేతిమీదుగా 51 యొక్క సంవత్సరాల నుండి అన్ని హంగులతో, ముచ్చటైన ముఖచిత్రంతో నెల నెలా కన్నెపిల్లలా ప్రత్యక్షమయ్యే మీ (మా) 'కథాంజలి' మాస పత్రికకు యివే శుక్ల సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు.

ఇలా మరిన్ని జన్మదినోత్సవాలను జరిపించుకుంటూ సాటి పత్రికలలో మేటి పత్రిక అనిపించుకోవాలని కోరే

మీ

—రాయప్రోలు వామనమూర్తి
ధారపాలెం